ఏసు ప్రభువు మార్గం మానవాళికి ఆదర్శనీయం

- చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- అలరించిన చిన్నారుల నాటిక, సాంస్కృతిక ప్రదర్శనలు



మొగల్తూరు: పాతపాడులో చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: ఏసు ప్రభువు మార్గం మానవాళికి ఆదర్శనీయమని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని మండలంలోని పాతపాడులో నూతనంగా నిర్మించిన చర్చిని ప్రారంభించి మాట్లాడారు. మొగల్తూరు ఆర్‌సీఎం చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. మండలంలోని అన్ని గ్రామల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో రెవరెండ్ ఫాదర్ అయినపర్తి పీటర్, పాలపర్తివారిపేటలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో రెవరెండ్ ఫాదర్ గోడి ఏసుబ్ రాజు, కొండావారిపాలెంలోని పారిస్ 2 పాస్టర్ పరిధిలోని చర్చిల్లో రెవరెండ్ ఫాదర్ టి కొండయ్య మార్టిన్ మోజెష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నరసాపురంలో..

నరసాపురం: నరసాపురం పట్టణంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని మొగల్తూరు రోడ్డులోని పురాతన లూథరన్ దేవాలయంలో, మున్సిపల్ కార్యాలయం రోడ్డులోని చర్చి వద్ద ఆదివారం, సోమవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లూథరన్ చర్చిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు.

చర్చిల్లో చిన్నారుల సందడి

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సరిపల్లిలోని సెంట్ లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హెర్మోన్ చర్చిలో జిల్లా పాస్టర్ల సంఘ అధ్యక్షుడు కొమానపల్లి జోసఫ్‌రాజు ఆధ్వర్యంలో దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఎల్బీచర్లలోని నిర్మల ఆలయంలో పాస్టర్ నిడదవోలు అనురాగరావు, రెవరెండ్ కె ఆనందరావు సువార్త అందించారు. సర్పంచ్ యమునా భానుమూర్తి, సంఘస్తులు పాల్గొన్నారు. లక్ష్మణేశ్వరంలోని చర్చిలో రమేష్‌నాయుడు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని బైనపాలెం, సీతారాంపురం, కొత్తపేట, జవదాలపేట, పసలదీవి, రుస్తుంబాద, మల్లవరం, కె బేతపూడిలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు

పాలకొల్లు సెంట్రల్: క్రిస్మస్ వేడుకలను సోమవారం పట్టణంలో క్రైస్తవులు చర్చిల్లో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. లాకుపేట సెంటర్‌లోని సెయింట్ అంద్రూస్ లూథరన్ చర్చిలో పాస్టర్లు విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రిస్టియన్ పేటలోని గోదావరి డెల్టా మిషన్ ఎమ్మాయూస్ చాపెల్ (జీడీఎంఈసీ) చర్చిలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. దొడ్డిపట్ల రోడ్డులో ఏఎస్ఎస్ఎం కళాశాల ఎదురుగా శంభుని పేటలోని క్రీస్తు లూథరన్ చర్చిలను విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించారు.

విద్యుత్ వెలుగులో క్రీస్తు దేవాలయాలు

పెనుమంట్ర: మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెనుమంట్రలోని లూథరన్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్, పొలమూరు లూథరన్ చర్చిలో సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు వడ్లమూడి ప్రదీప్‌కుమార్, మార్టేరులోని లూథరన్ చర్చిలో సర్పంచ్ మట్టా కుమారి రాము, దంపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలమూరులో చర్చిలో ఎంపీటీసీ సభ్యురాలు పలివెల ఆశాలత ప్రేమకుమార్ దంపతులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చిల వద్ద విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలు చేసారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

పాలకొల్లు అర్బన్: ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళి అనుసరణీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లులోని 18వార్డు బెత్లహంపేట ఐఎస్ఎన్ లూథరన్ చర్చిలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గుడాల గోపి పాల్గొని విశ్వాసులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా క్రిస్మస్ కేక్ కట్ చేసి విశ్వాసులకు పంచారు. వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. చిన్నారులకు గుడాల గోపి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాస్టర్ కె జక్కరయ్య క్రిస్మస్ సందేశమిచ్చారు.

అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో..

పాలకొల్లు రూరల్ పంచాయతీ సబ్బేవారిపేటలోని అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గుడాల గోపి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి, చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, 18వార్డు ఇన్‌చార్జ్ రామాంజుల పెదమధు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, పార్టీ నాయకులు చెన్ను విజయ్, పాలపర్తి కృపనాథ్, తలుపూరి భుజంగరావు, మండెల బుజ్జి పాల్గొన్నారు.

రూపాంతర లూథరన్ చర్చిలో వేడుక


పాలకొల్లు అర్బన్: లంకలకోడేరు పెదపేటలోని రూపాంతర లూథరన్ చర్చిలో భారీ కేక్ కట్ చేస్తున్న రెవ.బీవీ రత్నం

పాలకొల్లు అర్బన్: ఏసుక్రీస్తు మానవాళికి బోధించిన శాంతి, సహనం, దయ, క్షమాగుణం, ప్రేమ తదితర సద్గుణాలను ప్రతీ ఒక్కరూ అలవరచుకుని సుఖమయ జీవనం సాగించాలని రెవ. బీవీ రత్నం కోరారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు పంచాయతీ పరిధిలోని పెదపేటలోని రూపాంతర లూథరన్ దేవాలయంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రెవ. బి పద్మజ్యోతి, సంఘ సీఆర్ ఎన్ భాస్కర్ ఆనంద్, కార్యదర్శి కర్రి జోగయ్య, మాజీ డెలిగేట్ తోకల జనార్ధన్, కోశాధికారి విప్పర్తి ప్రభాకరరావు, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు కత్తిమండ ఏసురత్నం, గోగులమండ ఆనందరావు, సంఘ పెద్దలు గొల్ల నతానియేలు, మైలే రమేష్, పీతల సురేష్, దాకారపు సాల్మన్, గోగులమండ మాణిక్యాలరావు పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆగర్తిపాలెం, పూలపల్లి, శివదేవునిచిక్కాల, దగ్గులూరు, కాపవరం, అరట్లకట్ట, సగంచెరువు, ఆగర్రు, దిగమర్రు, కొత్తపేట తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

క్షమాగుణం చాటిన మహిమాన్వితుడు ఏసు క్రీస్తు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు


పెనుగొండ: ఆచంటలో క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ప్రపంచానికి క్షమాగుణాన్ని చాటి చెప్పిన మహిమాన్వితుడు క్రీస్తు అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆచంట, పెనుగొండ మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలు చేసారు. అనంతరం కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్ కుమార్, సాకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


పెనుమంట్ర: విద్యుత్ వెలుగులో మార్టేరు-ఆచంట రోడ్డులోని లూథరన్ చర్చి


మొగల్తూరు: ఆర్‌సీఎం చర్చిలో ఏసు జనన వృత్తాంతాన్ని తెలియజేసేలా రూపొందించిన చిత్రాలు


నరసాపురం: మొగల్తూరు రోడ్డులోకి లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు


నరసాపురం రూరల్: ఎల్బీచర్లలో నిర్మల ఆలయంలో క్రిస్మస్ ప్రార్థనలు చేస్తున్న భక్తులు


పాలకొల్లు సెంట్రల్: లాకుపేట అంద్రూస్ లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

క్లుప్తంగా

చురుగ్గా డ్రెయినేజీ పూడికతీత పనులు


డ్రెయిన్ అవుట్‌లెట్‌లో పూడిక తొలగిస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని కుళాయిచెరువు వెనుక ఉన్న డ్రెయినేజీ పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ డ్రెయినేజీ అవుట్‌లెట్ పూడుకుపోవడం వల్ల నీరు పారడంలేదు. వర్షం వచ్చినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. డ్రెయిన్ ద్వారా వర్షపు నీరు, మురుగునీరు కలిసి రోడ్లపైకి వస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించి పూడికతీత పనులు మొదలు పెట్టారు. రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని కమిషనర్ చెప్పారు.

భక్తి శ్రద్ధలతో వాసవీ హోమం


వాసవీ శాంతి ధాంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: అఖిలభారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతిధాంలో సోమవారం వాసవీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కర్ణాటకనుంచి తరలి వచ్చిన భక్తులు ఉదయం నుంచి 90 అడుగుల వాసవీ మాతకు, మరకత శిల వాసవీ మాతకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీ హోమం, దంపతుల పూజలు నిర్వహించారు.

'ఆడుదాం ఆంధ్ర'కు ఏర్పాట్లు


వల్లూరులో ఆడుదాం ఆంధ్రకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

పెనుగొండ: ఆడుదాం ఆంధ్రకు ఏర్పాట్లు వడివడిగా చేస్తున్నారు. సోమవారం వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆట స్థలాన్ని చదును చేసే పనులు వేగంగా నిర్వహించారు. వీటిని పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ పర్యవేక్షించారు. మండల స్థాయిలో కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం, వల్లూరుల్లో క్రీడాకారులకు పోటీలను వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. పోటీల్లో ఈ నెల 26వ తేదీ నుంచి ఐదు రకాల క్రీడలను నిర్వహించనున్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళులు


మాజీ ప్రధాని వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

యలమంచిలి: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని దొడ్డిపట్లలో సోమవారం బీజేపీ నాయకులు నిర్వహించారు. ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు దొంగ నరసింహకుమార్, నాయకులు వీరాజీ, నామన శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా సుబ్బారావు


జీవీ సుబ్బారావు

పాలకొల్లు అర్బన్: వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా పాలకొల్లుకు చెందిన ప్రముఖ న్యాయవాది జీవీ సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేశారు. విశాఖపట్టణంలోని [illegible] ఆయన పనిచేశారు.

తాడేపల్లిగూడెం మహిళా వాకర్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డు

తాడేపల్లిగూడెం (టీఓన్): తాడేపల్లిగూడెం [illegible]

కమ్యూనిటీ భవన నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి


ఆచంటలో కమ్యూనిటీ భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నియోజకవర్గంలో పలు సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణాలను సత్వరం ప్రారంభించి పూర్తి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. సోమవారం ఆచంటలో కమ్యూనిటీ భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఆచంటలో 11 సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీటి నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభించారన్నారు. త్వరగా పూర్తి చేసి ఆయా సంఘాలకు అప్పగించాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, ఇతర నిధులతో గ్రామాల్లో రహదారుల, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. గడపగడపకు నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి పనులన్నీ వేతవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, దేవస్థానం మాజీ చైర్మన్ కుక్కల కిరణ్‌కుమార్, పి వనమరాజు, కోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ క్రికెట్ పోటీల్లో నరసాపురం జట్టు విజేత


రోటరీ డిస్ట్రిక్‌లోని జోన్-4 క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు సభ్యులను అభినందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

నరసాపురం రూరల్: సమాజ సేవలతోపాటు క్రీడల్లోనూ రోటరీ ముందంజలో ఉందని జిల్లా అసిస్టెంట్ గవర్నర్ తోట శ్రీనివాసబాబు అన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3020 జోన్-4లోని ఉభయ గోదావరి జిల్లాల్లోని రోటరీ క్లబ్‌లకు నిర్వహించిన పోటీల్లో నరసాపురం రోటరీ క్లబ్ సభ్యులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జట్టు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తోట శ్రీనివాసబాబు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజమండ్రిలో సోమవారం నిర్వహించిన ఈ పోటీల్లో నరసాపురం రోటరీ క్లబ్ ఫైనల్‌కు చేరుకుని మ్యాచ్ గెలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. క్రికెట్ జట్టు కెప్టెన్ మురళీధర్, అందే కృష్ణ, గట్టెం ప్రసాద్, సుంకర రంగా తదితర సభ్యులను ఘనంగా సత్కరించి, అభినందించారు. నరసాపురం రోటరీ క్లబ్ అధ్యక్షులు సత్యవతి, అనసూయ, సూర్యకుమారి, కోట్ల రామ్‌కుమార్, ఘంటశాల బ్రహ్మాజీ తదితరులు ఉన్నారు.

మంత్రి కారుమూరి పరామర్శలు

అత్తిలి: అత్తిలికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, బీసీసెల్ నాయకుడు కాసగాని అబ్బులను రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. అబ్బులు మాతృమూర్తి పాపాయమ్మ ఇటీవల మృతి చెందారు. ముందుగా ఆమె చిత్రపటానికి మంత్రి పూలామాలలు వేసి నివాళ్లులర్పించారు. కాసగాని అబ్బులు, కాసగాని హనుమంతరావులను పరామర్శించి, సంతాపం తెలిపారు. అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, సర్పంచ్ గంటావిజేత నాగరాజు, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కంకటాల సతీష్, కాసగాని చిన్నా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

బుంగా కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

కె సముద్రపుగట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బుంగా పద్మారావు సోదరుడు బుంగా రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. రామకృష్ణ చిత్రపటానికి మంత్రి కారుమూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కముజు శ్రీను, యాళ్ల స్వామి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

రేపు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. ఈ సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపల్ బడ్జెట్ ఆమోదం కోసం సభ్యుల ముందుంచుతామని చెప్పారు. బడ్జెట్ సమావేశం అనంతరం సాధారణ సమావేశం నిర్వహిస్తామని వివరించారు. సభ్యులు విధిగా హాజరుకావాలని సూచించారు.

యువత క్రీడల్లో రాణించాలి


తణుకులో క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లు పంపిణీ చేస్తున్న కారుమూరి సునీల్‌కుమార్

తణుకు అర్బన్: యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ నాయకులు, యువనేత కారుమూరి సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద తణుకు మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన యువతకు క్రికెట్ కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ యువత మీదే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. యువకులంతా క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు ఫణీంద్రకుమార్, కారుమంచి యోహాన్, ఉమ్మిడిసింగ్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ జనరంజక పాలన


పెదమల్లంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

పెనుగొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమని పెదమల్లం సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆచంట మండలం పెదమల్లంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ప్రజల జీవితాలు బాగుండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాల్సిన ఆవశ్యకతను ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసి పేదలకు మేలు చేసిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ప్రభుత్వం పథకాలను ఆపకుండా కొనసాగించిందని అన్నారు. మంచి మనసున్న సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టరు కొండేటి భవనీ ప్రసాద్, పంచాయతీ సభ్యులు మాత వినయ్, నక్కా శ్రీను, సచివాలయ కన్వీనర్లు కంపాటి చంటి, బోడపాటి సత్యనారాయణ(పండు), వైఎస్సార్ సీపీ నాయకులు రాజమహేంద్రవరపు శివ, గోకరమండల మన్న కుమార్, దిరిశాల సత్యనారాయణ, తాడి మాచిరాజు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయండి

పెంటపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ టీవీ రామకృష్ణ తెలిపారు. పెంటపాడు పోస్టు బేసిక్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ నుంచి కళాశాల సెంటర్, గేట్ సెంటర్, సంత మార్కెట్, వెల్లంపేట మీదుగా ప్రత్యేక మారథాన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు క్రీడాకారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొత్తం 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని క్రీడా మైదానాలను ఆటల పోటీలకు సిద్ధం చేశామన్నారు. మొత్తం 27 గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ క్రీడా మైదానాల్లో ఆటలు ఆడనున్నారని తెలిపారు.

మంత్రి కారుమూరిని కలిసిన మానేపల్లి శేఖర్


తణుకులో మంత్రి కారుమూరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శేఖర్

తణుకు అర్బన్: రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన మానేపల్లి శేఖర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఇరగవరం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుడాల లక్ష్మి అన్నారు. సోమవారం ఏలేటిపాడులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఐనంపూడి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు కొవ్వూరి విజయలక్ష్మి, బీజేపీ జిల్లా కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.